మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు
- ఫోన్‌ద్వారా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆల
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు


గద్వాల పట్టణంలో ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు

గద్వాల టౌన్, మార్చి 31 : క్రమశిక్షణ, ధార్మికత, ధార్మిక చింతనల మేలు కలయిక అయిన ఈద్-ఉల్-ఫితర్(రం జాన్) పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ సమీపంలో ఉన్న పెద్ద ఈద్గా వద్ద ముస్లింలు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఈద్గా దగ్గర ఉన్న స్మశాన వాటికలోని వారివారి పెద్దల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సమీప గ్రామాల ముస్లింలు అధికసంఖ్యలో ఈద్గావద్దకు తరలివచ్చి ప్రార్థనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం బందోబస్తు నిర్వ హించింది. అలాగే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి, జెడ్పీ మాజీచైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్‌లు రంజాన్ వేడుకలకు హాజర య్యారు.

మల్దకల్‌లో..

మల్దకల్,మార్చి 31 : మండలకేంద్రంతో పాటు బిజ్వారం, ఎల్కూర్, కుర్తిరావుల చెర్వు, అమరవాయి, పాలవాయి, తాటికుంట, విఠలా పురం, మద్దెల బండ, సద్దలోనిపల్లి తదితర గ్రామాల్లో సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఈద్గాలు, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి పండుగ ఘనంగా నిర్వ హించారు.

ధరూర్‌లో..

ధరూరు, మార్చి 31 : ముస్లింల పవిత్రరం జాన్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కొండ శ్రీహరి ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఎమ్మెల్యే బండ్ల తన యుు సాయిసా కౌరెడ్డి ప్రత్యేక ప్రార్థనలో ఈద్ ముబారక్ తెలియజేశారు.

అమరచింతలో..

అమరచింత, మార్చి 31 : ఆత్మకూర్, అమరచింత మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ పెద్ద మజీద్, అమరచింత పెద్దమజీద్‌తో పాటు వివిధ గ్రామాల్లో ఉన్న మజీ డ్ వద్ద రంజాన్ పండుగను పురస్కరిం చుకుని నూతన వస్త్రాలను ధరించి చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రత్యేక ప్రార్థనలను చేసి ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలు పుకొన్నారు. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా అమరచింత పట్టణంలోని శ్రీకృష్ణానగర్‌లో శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్స్ రివర్స్‌గేర్ పోటీలను నిర్వ హించి గెలు పొందిన విజేతలకు బహుమ తులను అంద జేశారు.

గట్టులో..

గట్టు, మార్చి 31 : మండల కేంద్రం గట్టుతోపాటు అన్ని గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వ హించు కున్నారు. ఈ సందర్భంగా ఈ ద్గాలు, మసీదుల్లో ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా ముస్లింలు వివిధ మతస్థుల వారిని ఇళ్లకు ఆహ్వానించి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియచే శారు.

మానవపాడు మండలంలో..

మానవపాడు, మార్చి 31: మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు సోమవారం రంజాన్ పడగను ఘనంగా నిర్వ హిం చారు. మండల కేంద్రంలోని జామియా మసీదులో ప్రార్థనలు చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపి అలింగనం చేసుకున్నారు.

రాజోళి మండలంలో..

రాజోళి, మార్చి 31: మండల కేంద్రంలో సోమవారం ఉదయం ముస్లింలు ర్యాలీగా ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలకు ఆయా పార్టీల నాయకులు, వివిధ కులాల పెద్దలు శుభాకాం క్షలు తెలిపారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, మార్చి 31: వడ్డేపల్లి మండలంలో ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొన్నారు. కొత్త దుస్తులు ధరించి ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మనవాళి కోసం దువా చేశారు. ఒకరి కొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై రానాగశేఖర్‌రెడ్డి పర్య వేక్షణ చేశారు.

పెబ్బేరులో..

పెబ్బేరు, మార్చి 31 : మండలంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద వారు సామూహిక ప్రార్థనలు నిర్వహిం చారు. అనంతరం ఒకరి కొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. రాజకీయ నాయకులు ఈద్గా వద్దకొచ్చి శుభాకాంక్షలు చెప్పారు.

కొత్తకోటలో..

కొత్త కోట, మార్చి 31: మండలంలో సోమవారం ముస్లిం సోదరులు పట్టణంలోని ఈద్గా వద్దకు చేరుకొని రంజాన్ పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఈదుల్ ఫితర్ నమాజ్ ప్రార్థనలు చేసి ఒకరి కొకరు పండుగ శుభాకాంక్షలు తెలు పుకొన్నారు. కొత్తకోట పట్టణ బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మత సామరస్యాన్ని చాటారు. అనంతరం 15వ వార్డుమాజీ కౌన్సిలర్ ఖాజా మైమొద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్న కేశవ రెడ్డి, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జెడ్పీటీసీ సభ్యులు విశ్వే శ్వర్, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, పట్టణ మైనార్టీ అధ్య క్షుడు సాజిద్ అలీ, వహీద్ అలీ, వినోద్‌సాగర్, కృష్ణయ్యగౌడ్, ఎస్సై ఆనంద్ పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్

గోపాల్‌పేట, మార్చి 31 : రంజాన్ పర్వదినాన్ని మండలంలోని ముస్లింలు సోమవారం భక్తిశ్ర ద్ధలతో ఘనంగా నిర్వ హించు కున్నారు. ఈద్గాల వద్ద సామూ హికంగా నమాజ్ చేశారు. మాజీ ఎంపీపీ సంధ్య, వైస్‌ఎంపీపీ చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ హర్యానాయక్, బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు బాలరాజు, రైతుబంధు మండలా ధ్యక్షుడు తిరుపతియాదవ్ శుభాకాం క్షు తెలిపారు.

వనపర్తిలో...

వనపర్తి టౌన్, మార్చి 31 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ముస్లింలు పండుగ ఘనంగా నిర్వ హిం చారు. జిల్లా కేంద్రంలోని గోపా ల్‌పేట రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద సామూ హిక ప్రార్థనలు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాంగణంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షుడు చిన్నారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గీయులు వేర్వేరుగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది కిర ణ్‌కుమార్, చీర్ల జనార్దన్, కోట్ల రవి, సత్యం సాగర్, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య యాదవ్ ఉన్నారు.

ఉండవెల్లి మండలంలో..

అలంపూర్ చౌరస్తా, మార్చి 31: మండలంలోని రంజాన్ ఈద్గాల్లో ప్రార్థనలు చేశారు. పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అయిజలో..

అయిజ, మార్చి 31 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని ఎక్లాస్‌పూర్ రోడ్డులోని ఈద్గా దగ్గర నమాజ్ చేశారు. ఉత్త ర్ల్, పులికల్, బైనపల్లి, మేడికొండ, ఉప్పల, సింధనూర్ ఈద్గాల్లో శుభాకాం క్షు తెలు పుకొన్నారు. సీఐ టూటా బాబు ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాసారావు బందోబస్తు నిర్వ హించారు.

నల్లబ్యాడ్జీలు ధరించి వినూత్న ప్రార్థనలు

ఈ ఏడాది ముస్లిం సోదరులు సామూ హిక ప్రార్థనలకు నల్లబ్యాడ్జీలు ధరించి హాజర య్యారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు వ్యతి రే బిల్లుకు నిరసిస్తూ చేతులకు నల్ల బ్యాడ్జీలు కట్టి తమ నిరసనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, వక్ఫ్‌బోర్డు పరిధిలోనే సంస్థ ఆస్తులు ఉండాలని, ప్రత్యేక చట్టం చేయరాదని తెలిపారు. అన్ని ఈద్గాల వద్ద , మసీదుల్లో జరి గిన ప్రార్థన లో నల్ల బ్యాడ్జీల తోనేహాజరై నిరసన తెలిపారు.

సుఖసంతోషాలతో ఉండాలి

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, మార్చి 31: ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థించానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ఉండవల్లి మండలంలోని పుల్లూరులో రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్ని ముస్లింలతో కలిసి ఈద్గా, మసీదులో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లింలు పవిత్రమైన పండుగ రంజాన్ అన్నారు. అనంతరం ముస్లింలను ఎమ్మెల్యే ఆలింగనం చేసుకొని పండుగ శుభాకంక్షాలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పుల్లూరులో రంజాన్ వేడుకల్లో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

గద్వాలలో ఈద్గా వద్ద పాల్గొన్న ముస్లింలు

వనపర్తిలో శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

గద్వాలలో ముస్లింలకు శుభాకాంక్షలు చెప్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

కొత్తకోటలో పాల్గొన్న పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

కొత్తకోటలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ఎస్సై ఆనంద్

వనపర్తిలో సెల్ఫీలు దిగుతూ శుభాకాంక్షలు తెలుపుకొంటున్న చిన్నారులు

కొత్తబావిని యథావిధి పరిస్థితికి తీసుకురావాలి

- కలెక్టర్‌ను విన్నవించిన మాజీ జెడ్పీ చైర్‌పర్సన్


కలెక్టర్ సమస్యను వివరిస్తున్న మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

గద్వాల అర్బన్,మార్చి 31 : కొత్త బావిని కొందరు వ్యక్తులు ప్రభుత్వం అడ్డం పెట్టుకొని కబ్జా చేశారని బయట పుకార్లు వస్తున్నా యని,అలాంటి వాటిపై తగిన చర్యలు తీసుకొని ఆక్రమ ణు గురైన కొత్త బావిని యథా వి పరిస్థితికి తీసుకురావాలని కలెక్టర్ సంతోషిను మాజీ జెడ్పీ చై ర్‌పర్సన్ సరిత కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో సరిత మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ అస్తులను కబ్జా చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించదని, ప్రజల సొమ్మును దుర్వినియోగం అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. ఆక్రమణకు గురైన బావిలో త్వరగా మట్టిని తొలగించాలని, ఆక్రమణకు గురి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కేశవ్, ఇసాక్, శ్రీనివాస్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, నరసింహ, భాస్కర్‌యాదవ్, వెంకట్రామి రెడ్డి, తిరుమలేశ్ తదితరులు ఉన్నారు.

రాజీవ్ యువవికాసకు దరఖాస్తులు చేసుకోవాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వీసీలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

గద్వాల అర్బన్, మార్చి 31 : రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాస పథకంపై హైదరా బాద్‌లోని తనచాంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ క్రమంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని దాదాపు 5లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర వెనుక బడిన తరగతుల నిరు ద్యోగ యువత అర్థికంగా ఎదిగేందుకు ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుదుంతన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరు ద్యోగ యువతకు అవగాహన కల్పిం చాలన్నారు. రూ.50వేలలోపు రుణం వందశాతం మాఫీ, రూ.లక్ష రుణం 90శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2ల క్షు 80 శాతం మాఫీ, 2 లక్షల నుంచి రూ.4ల క్షల 70 శాతం రాయితీ అవుతుందన్నారు. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకులోన్ల ద్వారా అందిస్తారని తెలిపారు. ఈ పథకం కుటుం బములో ఒక్కరికే వస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక అదాయం రూ.1,50,000 పట్టణ ప్రాంతాల్లో వారి వార్షిక ఆదాయం రూ.2ల క్షు లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దర ఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటిని మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగ రావు, అధికారి రమేశ్‌బాబు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, మార్చి 31 : రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం పట్టణంలోని జామియా మసీద్‌లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి టీపీసీసీ అధికా ర ప్రతినిధి కేశం నాగరా జగౌడ్‌తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం జామీయామ సీద్‌లో సీసీ కెమెరాలను ఆత్మకూర్ సీఐ శివ కుమార్, అమరచింత ఎస్సై సురేశ్‌తో కలిసి రిబ్బెన్ కట్ చేసిప్రారం భించారు. కార్యక్ర మంలో జామీ యా మసీద్ కమిటీ అధ్యక్షుడు అయ్యూ బ్‌ఖాన్ ఉన్నారు.

ప్రతిభా విద్యార్థికి ఘన సన్మానం

ప్రతిభా విద్యార్థిని సన్మానిస్తున్న భగీరథ కాలనీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతలు

వనపర్తి టౌన్, మార్చి 31 : ఇటీవల విడుదల గేట్ ఫలితాలలో జాతీయస్థాయిలో 32వ ర్యాంకును సాధించిన విద్యార్థిని ప్రణతిని సోమవారం జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. కాలనీలోని బాలరాజు, శ్రీదేవి దంపతుల కూతురు ప్రణతి బీటెక్ పూర్తి చేసి గేట్ ఎంట్రెన్స్‌లో జాతీయస్థాయిలో ప్రతిభా చాటి అందరికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సన్మానించిన వారిలో కాలనీ అధ్య క్షుడు మోహన్, కార్యదర్శి చేపల సురేష్, కోశా ధికారి నారాయణ రావు, కాలనీ సభ్యులు కృష్ణ, యాదగిరి, శ్రీనివాస్, సాయిప్ర సాద్, నరేశ్‌కుమార్, రాములు, శ్రీనివాస్‌జీ, నరేశ్, యాదగిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తులు అందజేయాలి

అలంపూర్, మార్చి 31: యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకానికి దర ఖాస్తులు చేసుకున్న వారు ఏప్రిల్ 5వ తేదీలోగా అందజేయాలని ఎంపీడీవో పద్మావతి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇదివరకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న వారు మండల పరిషత్ కార్యాల యంలో స్వయంగా అందజేయాలని సూచిం చారు.

నేటినుంచి ఈనెల 5వ తేదీ శనివారం వరకు చివరి గడువని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారిం చుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఆస్తిపన్ను వసూళ్లలో అయిజ నాలుగోస్థానం

విజయకేతనం చూపుతున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

అయిజ, మార్చి 31 : పట్టణంలో ఆస్తిపన్ను, నల్లా బిల్లుల వసూళ్లలో రాష్ట్రస్థాయిలో నాలుగోస్థానంలో నిలిచింది. 2024-25 ఏడాదికిగానూ 8,048 గృహాలు, వాణిజ్య సముదాయాలకుగానూ రూ.1.82 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉండగా, రూ.1.62 కోట్లు వసూలు చేశారు. రూ.20ల క్షు ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉంది. మార్చి 31లోగా వందశాతం పన్నులు వసూలు చేయాలనే లక్ష్యంతో మున్సిపల్ అధికారులు అహర్ని శు కృషి చేశారు. 95శాతం పన్నుల వసూళ్లతో రాష్ట్రస్థాయిలోనే నాలుగో స్థానంతో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ సైదులు తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవర ణలో మున్సిప ల్ ఉ ద్యోగులు, సిబ్బంది విజయకేతనం చూపుతూ సంబరాలు చేసుకున్నారు. 95 శాతంతో నాలుగో స్థానంతో నిలబెట్టిన మున్సిపల్ ఇన్ చార్జి రెవెన్యూ అధికారి లక్ష్మన్న, ఆర్ఐ విజయులు, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లను కమిషనర్ అభినందించారు.

ప్రమాదమని తెలిసినా.. రోడ్డుపైనే స్తంభాలు

అధికారులపై విమర్శల వెల్లువ

ప్రమాదభరితంగా రోడ్డుపై పాతిన విద్యుత్ స్తంభం

పెద్దమందడి, మార్చి 31 : రహదారులు ఏమి అడ్డం లేకుండా ఉంటేనే ఎన్నో రోడ్డు ప్రమాదాలకు గురై రక్తగాయాలతో పాటు మృతిచెందుతున్న ఘటనలు చోటుచేసుకుం టున్నాయి. కానీ అధికారుల నిర్లక్ష్యమో లేకా కాంట్రాక్టర్ల ఇష్టాను సారంగా రోడ్డుపై ఓ విద్యుత్ స్తంభానికి సపోర్ట్ స్తంభం ఏర్పాటు చేసిన వైనం మండలంలోని దొడగుంటపల్లి నుంచి మండల కేంద్రానికి వెళ్లే రహ దారిపై పాతారు. దొడగుంటపల్లి సబ్‌స్టేషన్‌కు పెద్దమందడిలో సబ్ స్టేషన్ నుంచి 33/11 కేవీ నూతన లైన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ విద్యుత్ స్తంభాన్ని రోడ్డుపై పాతారు. స్తంభాన్ని రోడ్డుపై పాతడంవల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నా యని ప్రయా ణికులు, వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై నిత్యం మండల స్థాయి అధికారులు కూడా తిరగడం గమనార్హం. రోడ్డుపై స్తంభాన్ని పాతడంతో అధికారుల తీరుపై విమర్శలు వెల్లు వెత్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తొలగించి ప్రమాదాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

ఎల్ ఆర్ఎస్‌కు దరఖాస్తుల వెల్లువ

వనపర్తి టౌన్, మార్చి 31 : జిల్లావ్యాప్తంగా ఉన్న ల్యాండ్స్ రెగ్యూల ర్జేషన్ పథకానికి ప్లాట్ల యజమానులు పోటెత్తారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీంలో భాగంగా 25శాతం రాయితీ ఇవ్వ డంతో పండుగ నాడు కూడా ఉద్యోగులు హాజరు కావ డంతో ఆన్ లైన్‌లో కట్టేందుకు వచ్చారు. సోమవారం రంజాన్ పండుగ ఉన్నప్పటికి చివరి రోజు కావడంతో మున్సిపల్ సిబ్బంది, అధికారులు కార్యాల యాన్ని తెరిచి ఉంచి ఆన్ లైన్‌లో వివరాలను యజమానులకు తెలు పుతున్నారు. కాగా కొన్ని ప్రైవేట్ బ్యాంకులతో పాటు మరి కొన్ని ప్రభుత్వ బ్యాంకులు కూడా లావా దేలు నడి పేదుకు తెరిచి ఉంచారు. ప్లాట్ల యజమానులు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి యజమానులు మిన హాయింపు పోగా ఎంత చెల్లించా లో తెలుసుకొని ఆన్ లైన్ ద్వారా చెల్లింపులు చేశారు.

యజమానులకు వివరాలు తెలుపుతున్న మున్సిపల్ సిబ్బంది

పెబ్బేరు ఎస్సైగా యుగంధర్‌రెడ్డి

పెబ్బేరు, మార్చి 31 : పెబ్బేరు ఎస్సైగా యుగం ధర్‌రెడ్డి సోమవారం నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న హరిప్ర సాదరెడ్డిని వీఆర్‌కు బదిలీ చేశారు. పలు ఆరోపణల నేపథ్యంలో ఉన్న తాడిపత్రి రూరల్ సీఐ శ్రీనివాసులు క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా ఆయనను బదిలీ చేశారు. యుగం ధర్‌రెడ్డి ఇప్పటివరకు పెద్దమందడి ఎస్సైగా పనిచేస్తూ పెబ్బేరుకు బదిలీ అయ్యారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పాన్‌గల్, మార్చి 31 : మండలంలోని కదిరేపాడు గ్రామానికి చెందిన చొప్పరి మాధవి అనారోగ్యానికి గురై దవా ఖానలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల కోసం సీఎం సహా యనిధికి దరఖాస్తు చేసుకున్నది. దీంతో సోమవారం కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.

మలిదశ ఉద్యమకారుడు మృతి

తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు రతంగపాణిరెడ్డి

అయిజ, మార్చి 31 : తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు రతంగపాణిరెడ్డి (85) అనా రోగ్యంతో మృతి చెం దాడు. మండలంలోని ఉప్పలకు చెందిన రతంగ పాణిరెడ్డి మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ ఎస్‌లో ఉంటూ చురుకైన పాత్ర పోశిం చాడు. నాటి ఉద్యమకారులతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ సాధనలో తనవంతు పాత్ర పోషించాడు. మండల ప్రజలను తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించ డంతో కృషి చేశా డు బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నేత నాగర్‌దొడ్డి వెంకట్రా ముు కొని యాడారు. సోమవారం ఉప్పలకు చేరుకుని ఆయన భౌతికకా యానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం నింపారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.